"వీటికన్నా మన జీడిపప్పు చాలా నయమండి" అంది కిటికీవైపు తిరిగి గాలి పీల్చుకుంటూ సీతామాలక్ష్మి.

*"బావుంది! వాటికీ వీటికీ పోలికా! చూడు కరక్కాయల్లా వున్నాయి. ఇందులో ఎంత పప్పు వుంటుందో...." అన్నారు అకూట్ కాయను చేతితో పట్టుకొని తిప్పుతూ సుబ్బరామయ్య.*

# దిస్ ఈజ్ యిండియా

టూసర్. బి. రామారావ్

వీళ్ళ మాటలు అర్థంకాక పెదాలవంక చూస్తూ కూర్చున్నారు ఒక తెల్ల జంట. ఏ దేశం వారో తెలియదు. మొత్తంమీద **విదేశీయులు.**

ఈ తెల్ల పక్షులను రంగంలోకి ఎలా దింపాలో తెలియక తికమక పడుతున్నారు ఎదుట బెర్తుమీదనే కూర్చున్న సిన్హా, సలీం, మిశ్రాలు.

రైలు స్టేషన్‌లోకి వచ్చి ఆగింది.

"ఏమే! యిక్కడే పాండవులకు, కౌరవులకు యుద్ధం జరిగింది." అన్నాడు. భార్య భుజంతట్టి సుబ్బరామయ్య. సీతామాలక్ష్మి తల ఒకసారి బయటకు పెట్టి, నలువైపులా పరికించి చూసి "కోటా గీటా, యేమీ కనబడదే!" అంది అమాయకంగా.

"నీ పిచ్చిగాని, యుద్ధస్థలంలో కోట. గీట వుండితీరాలని యేముంది?" అన్నాడు సుబ్బరామయ్య.



"సిగరెట్, బీడి, పాన్...." అంటూ ఒక కుర్రాడు కంపార్టుమెంటు లోనికి తొంగి చూసి కేకవేసి వెళ్ళిపోయాడు.

"ఫంకా....ఫంకా...." అని సాగదీసి కొంటూ ముక్కున అడ్డబాస, నొసట అమ్మవారిబొట్టు, ఒక చేతిలో అరడజను విసినకర్రలు, ఆరిపోయిన చుట్టతో వున్న ముసలమ్మ కంపార్టుమెంటులోని మనుషులను చూసుకొంటూ వెళ్ళిపోయింది.

"దూత్ పేడా..దూత్ పేడా..దూత్ పేడా" అంటూ చిన్న పిల్లవాడు ఇంగ్లీషు స్పెల్లింగ్ కంఠస్థ పడుతున్నట్లుగా అరచుకుంటూ వెళ్ళిపోయాడు. ఖాకి రంగు చొక్కాలో, నెత్తిన ఒక అద్దాలపెట్టె పెట్టుకొని ఓ కుర్రాడు.

అటూ, యిటూ విచిత్రంగా చూస్తూ చిన్న పుస్తకంలో పెన్సిలుతో ఏమేమో నోటు చేసుకుంటున్నాడు తెల్లతను

"కౌరవ పాండవులకు యుద్ధం కురుక్షేత్రంలో కదూ జరిగింది!" సందేహం వెళ్ళబుచ్చింది సీతామాలక్ష్మి.

"ఆ కురుక్షేత్రమే యిది! యిప్పటికి అర్థమయినట్టుంది" వేళాకోళంగా ఒక నవ్వు విసిరాడు సుబ్బరామయ్య.

"కురుక్షేత్రమా యిది" అంది మెల్లగా సాగదీసుకుంటూ సీతామాలక్ష్మి

"లేకపోతే! అనకాపల్లి అనుకొన్నావేంటి" జోకు విసిరాడు సుబ్బరామయ్య.

"వాట్ ఈజ్ దిస్? కురుక్షేత్రం!" అంటూ ఆశ్చర్యంగా కళ్ళు పెద్దవిచేశాడు. అర్థం కాకపోయినా వీళ్ళ మాటలు వింటున్న మగ తెల్లవకి ఆల్ఫ్రెడ్.

"హా! ఇదే కురుక్షేత్రం" జవాబు యిచ్చాడు సుబ్బరామయ్య వచ్చీరాని యింగ్లీషులోనే.

"ధర్మక్షేత్రే కురుక్షేత్రే" అంటూ శ్లోకం చెప్పబోయి నోరు తిరక్క, తరువాత మాటలు గుర్తురాక ఆగిపోయాడు మిశ్రా.

"భగవద్గీత చిన్నప్పుడు బట్టీపట్టావా యేం" అన్నాడు సలీం.

"నేనెప్పుడూ చదవలేదు కాని మా తాతయ్య చదువుతున్నప్పుడు ఎప్పుడో.. ఈ శ్లోకం విన్నాను." అన్నాడు సిగ్గు పడిపోతూ మిశ్రా. వీళ్ళ మాటలు అర్థంకాక. ముఖాలవైపే చూస్తూ ఉండిపోయాయి ఆ తెల్ల పక్షులు.

"ఈ ప్రాంతం కురురాజు చే.. దున్నబడినందువలన కురుక్షేత్రం అయింది." అన్నాడు సిన్హా.

"ఐ! సీ." కళ్ళజోడు సర్దుకున్నాడు ఆల్ఫ్రెడ్.

"గీత గురించి మీకు తెలుసా?" అడిగాడు సలీం ఆల్ఫ్రెడ్ ను.

"నో! ఎప్పుడూ గీత చదవలేదు. భారతం ఒకసారి రాజగోపాలాచారిది చదివా...." అన్నాడు ఆల్ఫ్రెడ్.

"పాండవులకు, కౌరవులకు జరిగినది ధర్మ యుద్ధం కాదటండీ" అన్నాడు అప్పుడే ప్లాట్ఫారం మీదకు అమ్మకానికి వచ్చిన కిళ్ళీ కొనుక్కొని నోటిలో కుక్కుకుంటూ సుబ్బరామయ్య.

"ఈ ఆర్యావర్తంలో జరిగిన యుద్ధాలో చాలా మట్టుకు ధర్మ యుద్ధాలే" అన్నాడు మిశ్రా ఆల్ఫ్రెడ్ వంక చూస్తూ.

"అహో! అంతవరకూ యెందుకూ మొన్న జరిగిన పాక్—బంగ్లా యుద్ధంలో కూడా విజయం ధర్మానికే...." అన్నాడు గర్వంగా సిన్హా.

"అందుకే ఈ భారత దేశాన్ని కర్మ


## ఋణం

వ్యాపారాభివృద్ధికోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆ పైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోను : 395126

SUPREME CORPORATION (BANKERS)
F-15 "EVEREST" 7th Floor. Near Famous cine laboratory,
Tradeo Road. BOMBAY-400 034

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో



మీ అందరి అభిమానాన్ని చూరగొన్న

# ఆనందజ్యోతి

సచిత్ర వార పత్రిక

• వాసిరెడ్డి సీతాదేవి...సి.ఆనందారామం
ఎన్.ఆర్.నంది సీరియల్స్-
• మాదిరెడ్డి సులోచన...లత...రాజి
ప్రయాగ రామకృష్ణ శీర్షికలు-
• ఇంకా- కార్టూన్లు...జోకులు...చిత్రసీమ
1/4 డెమ్మీ సైజు... 52 పేజీలు-
• ఏజెంట్లు లేని చోట్ల ఏజెంట్లు కావాలి.

ఆనంద జ్యోతి
సచిత్ర వార పత్రిక
P.B. NO.387, చెట్లబజారు, విజయవాడ-2.
ఫోన్. 76770








# మెడలో కత్తిని గుచ్చడం

ఆ మధ్య కలకత్తాలో కాళీ పూజలు జరిగాయి. ఆ వుత్సవాలలో ప్రదర్శన భాగంగా ఒక వ్యక్తి మెడలో కత్తిని దింపుకొని రక్తం కారుతుండగా, తాండవ మాడడం చూసి ప్రజలు ఆశ్చర్య చకితులయ్యారు.

ఈ ప్రదర్శనను అందరూ మెచ్చుకో లేకపోయినా కొందరు మాత్రం భయాందోళనలతో కూడిన ఆశ్చర్యం పొందడం జరుగుతుంది.




నిజాని కిదేమంత భయంకరమయినది కాదు.

ఈ ట్రిక్ చేసేవ్యక్తి వెంట్రుకలను భుజాలక్రిందకు వ్రేలాడేలా వుంచుకోవాలి లేదా ఒక విగ్గును వుపయోగించాలి.

V. పటములో చూపినట్లుగా, ఒక కత్తిని మధ్యలో అర్ధచంద్రాకారంగా చేయించాలి. కత్తి వంపుభాగం మెడ సైజుకు సరిపోయేలా చూసుకోవాలి. ఆ కత్తి భుజాలపైనుంచి జారిపోకుండా వుండేందుకు I. R. కొనలను గట్టిగా నొక్కాలి. దాంతో కత్తి నిజంగా మెడలోకి చొచ్చుకుపోయినట్లుగా చూపరులకు అనిపిస్తుంది. A పటములో చూపినట్లన్న మాట. కత్తి వంపుభాగం కనిపించకుండా పొడవాటి వెంట్రుకలు, లేదా "విగ్గు" సహకరిస్తాయి. I. R. భాగాలవద్ద ఎర్ర రంగు పొడకను నీటిలో కలిపి భుజాలవద్ద నెమ్మదిగా జారునట్లు కొంచెం ముందుగానే నాకచక్యంతో యేర్పాటు చేసుకోవాలి.

ఈ ప్రదర్శన చేసేటపుడు కొంచెం భయంకర మనిపించే వాయిద్యాలను యేర్పాటు చేస్తే చూపరులకు రక్తి కట్టిస్తుంది.

మెజీషియన్

**-కె. బి. విరాట్‌వాలా**

---

భూమి అంటారు" అన్నాడు సుబ్బరామయ్య.

"ఐ సీ!" అని కళ్ళు అప్పగించి చూస్తున్నాడు ఆల్‌ఫ్రెడ్. మిసెస్ ఆల్‌ఫ్రెడ్ అర్థం కాకపోయినా వీళ్ళ మాటలు వింటుందేకాని ఎటువంటి మాటలు పలకడంలేదు.

నిండు గర్భిణిలా ఒక చిన్న కుదుపుతో రైలు నడక ప్రారంభించింది.

"మీ దేవూరు" అడిగాడు మిత్రా ఆల్‌ఫ్రెడ్‌ను.

"చికాగో" జవాబు యిచ్చాడు ఆల్‌ఫ్రెడ్.

"ఇటు ఎక్కడనుంచి వస్తున్నారు?"

"కాశ్మీరు చూసి వస్తున్నాం."

"కాశ్మీరు చూశారుగదా! ఎలా వుంది" అడిగాడు మిత్రా.

"లవ్లీ ప్లేస్! గుల్మార్గ్‌లో స్కేటింగ్ వండర్‌ఫుల్."

"యే యింగు? పిషింగా....?" అనేసి నాలిక కరుచుకున్నాడు సుబ్బరామయ్య.

"పిషింగ్ కి కూడా "డాల్–లేక్ బావుంటుంది." అన్నాడు ఆల్‌ఫ్రెడ్.

"భోజనం! బావుండదు." అన్నాడు సుబ్బరామయ్య వేళాకోళంగా.

"నో" అంటూ పెదవి విరిచాడు ఆల్‌ఫ్రెడ్.

కంపార్టుమెంటులోని వారందరూ చెవులప్పగించి వింటున్నారు.

"తాజ్‌మహల్ చూశారా?" అడిగాడు మిత్రా.

"నో" జవాబు యిచ్చాడు ఆల్‌ఫ్రెడ్.

"ప్రపంచ ఖ్యాతి చెందింది" అన్నాడు మిత్రా.

".... .... ...."

"బుద్ధ గయ చూశారా?" అన్నాడు మళ్ళా కొంచెం ఆగి మిత్రా.

"నో"

"గౌతమబుద్ధునికి జ్ఞానోదయం అయిన చోటు తప్పక చూడవలసిన స్థలం" అన్నాడు మిత్రా.

"మీరు చూశారా?" అడిగాడు ఆల్‌ఫ్రెడ్.

"చాలాసార్లు గయ మీదుగా వెళ్ళాను కాని, చూడడానికి టైము లేకపోయింది" అని నవ్వేశాడు మిత్రా.

ఆల్‌ఫ్రెడ్ కూడా ఒక చిరునవ్వు విసిరాడు.

"టికెట్.... టికెట్.... టికెట్ ప్లీజ్" అంటూ టికెట్ కలెక్టరు వచ్చాడు. సుబ్బరామయ్య, ఆల్‌ఫ్రెడ్, మిసెస్ ఆల్‌ఫ్రెడ్‌లు వారి, వారి టికెట్లు చూపించారు.

"టికెట్ కొందామనుకొనేసరికి.. బండి కదిలింది. టైములేక.... ఒక టికెట్టు వ్రాసి యివ్వండి" అని నసుగుతూ పది రూపాయల కాగితం టికెట్ కలెక్టరు చేతికి ఇవ్వబోయాడు సలీం.

టికెట్ కలెక్టరు అటూ, యిటూ చూసి "గేటు దగ్గరకు నడవండి" అంటూ సలీంను గేటు దగ్గరకు తీసికొని వెళ్ళాడు.

ఐదు నిమిషాలన్నా తిరక్కముందే సలీం చిరునవ్వుతో తిరిగి వచ్చి కూర్చున్నాడు.

"టిక్కెట్ యిచ్చాడా ?" అడిగాడు సుబ్బరామయ్య.

"న్యూఢిల్లీ వరకూ ఈయనే వస్తాడట. అవసరంలేదన్నాడు" అన్నాడు సలీం నవ్వుతూ అటు, యిటూ చూసి రహస్యంగా.

"ఈ రైల్వే ఉద్యోగం హాయి.... జీతంతో పనిలేదు" లోపల సణుక్కున్నాడు సుబ్బరామయ్య.

"రాజా వుద్యోగం, మన రెండోదాని ఆడబడుచు మొగుడుదికూడా ఈ వుద్యోగమే. రోజూ బియ్యమని, కర్రలని తెచ్చి యింట్లో పడవేస్తుంటాడు. యిక మామిడి పళ్ళ కాలంలో చెప్పనక్కరలేదు. యింట్లో యేమూలన చూసినా కూరగాయలే" సీతా మాలక్ష్మి.

"అందుకే దేశం యిలా తగలడింది"

భళ్ళున నవ్వేశాడు సుబ్బరామయ్య.

"అలా అనకండి! మనదేశం చాలా దేశాలకంటే నయం" అన్నాడు మిశ్రా.

"ఏం నయమండి....?" ఎదురుప్రశ్న వేశాడు సుబ్బరామయ్య. వీళ్ళ మాటలు వింటూ ముఖముఖాలు చూసుకుంటున్నారు మిష్టర్ అండ్ మిసెస్ ఆల్‌ఫ్రెడ్‌లు.

"అణు పరీక్ష విజయవంతంగా జరిపాము! 'పాక్'ను కట్ చేశాము! నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టులు నిర్మించాము! ఒక్కటన్న మాటేమిటి! ఇండియా ఆర్థికంగా, నైతికంగా బాగా అభివృద్ధి చెందింది" అంటూ ఉపన్యాసం యిచ్చాడు మిశ్రా.

అర్థం కాకపోయినా వీళ్ళ మాటలు వింటూ మధ్య మధ్యలో ముఖముఖాలు చూసుకుంటున్నారు మిస్టర్ మిసెస్‌లు.

"పేపరు చూడనిస్తారా!" అడిగాడు ఆల్‌ఫ్రెడ్ సలీంను. సంచిలో మడత పెట్టి వుంచిన పేపరుచూస్తూ.

"అలాగే" సంచిలో పేపరుతీసి ఆల్‌ఫ్రెడ్‌కు అందివ్వబోయాడు సలీం. ఆల్‌ఫ్రెడ్ అందుకునేలోగా మిశ్రా లాక్కొని "ఈ పేపరు చూడండి" అంటూ జిప్ బేగ్‌లో మడతపెట్టి వుంచిన మరో పేపరు తీసి యిచ్చాడు,

ఎంతవేగంగా మిశ్రా, సలీం చేతినుంచి పేపరు లాక్కున్నప్పటికి, అందులో హెడ్ లైన్సు సుబ్బరామయ్యగారి కంట బడకపోలేదు.

"యేమిటీ! వయస్సులో వున్న హరిజన యువతిని అమ్మడమా! ఎక్కడా..?" అంటూ ఆశ్చర్యపడ్డాడు సుబ్బరామయ్య.

సుబ్బరామయ్యగారి నోటినుంచి వాక్యం పూర్తిగా రాకముందే "హుష్! నిశ్శబ్దం!" అని వారించాడు మిశ్రా.

"యేమిటా పేపరు?" అని అడిగాడు సుబ్బరామయ్య కుతూహలం చంపుకోలేక.

"స్క్రెట్ ఫోర్స్" అన్నాడు సలీం.

"యేది! చూడనివ్వండి...." అంటూ మిశ్రావైపు చెయ్యి చాచాడు యేభయ్యో సంవత్సరంలో అడుగెట్ట బోతున్న సుబ్బరామయ్య.

"ఇప్పుడు వీళ్ళ యెదుటకాదు" అన్నాడు మిశ్రా కళ్ళతో తెల్లదంపతులను చూపిస్తూ.

ఎక్కడనుంచి వస్తున్నాడో ఈ విచిత్రమైన మనిషిఅనుకున్నాడు సుబ్బరామయ్య.

మిశ్రా స్కూల్ ఫైనల్ వరకూ చదివి పైకి చదివేశక్తి లేక "జమ్మూ"లో చిన్న వుద్యోగంలో స్థిరపడ్డాడు. మాతృదేశమంటే అతనికి యెడతెగని భక్తి. భారతీయ సంప్రదాయం చాలా గొప్పదన్న భావం అతనిలో జీర్ణించుకునిపోయింది. ఈమధ్య ఇండియా గురించి విదేశాలలో జరుగుతున్న చెడు ప్రచారం తెలుసుకొని చాలా బాధపడ్డాడు. విదేశీయులకు భారతీయులపైగల తేలికభావాన్ని తొలగించవలసిన బాధ్యత ప్రతి భారతీయుడికి ఉన్నదని అతని ఆఫీసు వాళ్ళందరికీ పదే పదే చెప్పేవాడు. "భారతీయ విశిష్టత" అంటూ రెండు మూడు పత్రికలకు వ్యాసాలు కూడా వ్రాసి పంపాడు. కాని ఆయా వ్యాసాలలో ప్రస్తుత పాఠక లోకాన్ని ఆకర్షించే శక్తి లేదని కాబోలు! ఇంటూ మార్కువేసి జాగ్రత్తగా తిప్పి పంపించారట పత్రికా సంపాదకులు పాపం! ఈ విషయాలు సుబ్బరామయ్యగారికి ఏం తెలుసు?

ఆల్‌ఫ్రెడ్ పేపరు చూస్తున్నాడు. మిశ్రా కూడా నిలబడి వంగి చూస్తూ హెడ్ లైన్సు బిగ్గరగా చదవసాగాడు. "అభివృద్ధి చెందిన దేశాలు తమ కొనుగోలు విధానాన్ని మరొకసారి సరిచూసుకోవాలి!.. ఇందిరా గాంధి ఉద్ఘాటన. అమెరికా ఆయుధాల పంపిణీ విషయంపై శ్రీమతి ఇందిరా గాంధి "గ్రెచ్‌కో"తో చర్చ"

"బోరు" అన్నట్టు ఆల్‌ఫ్రెడ్ పేపరు వంక చూడడం ఆపి. తలపైకెత్తి. మిశ్రా వైపు చూశాడు.

ఆల్‌ఫ్రెడ్ చూపులోని అంతరార్థం, మిశ్రా గమనించలేదు.

"ఇండియాతో సంభాషణలకు పెకింగ్ తయారు.. డాక్టరు రాధాకృష్ణకు యునైటెడ్ కింగ్‌డమ్ నుంచి విశేషగౌరవం.." అంటూ ఏకరువు పెట్టసాగాడు మిశ్రా. ఎవరు అడక్కుండానే గట్టిగా చదివేస్తున్నాడు.

చిరాకుపుట్టి. పేపరు మడతపెట్టి మిశ్రాకు యిచ్చివేశాడు ఆల్‌ఫ్రెడ్ నువ్వే చదువుకో అన్నట్టుగా.

వీళ్ళతో సంబంధంలేనట్టు రైలు తన మానాన తాను వెళ్ళిపోతున్నది. యింతలో వెనుకనుంచి ఒక పాట వినబడింది.

అందరి తలలు వెనక్కు తిరిగాయి.

ఒక యువతి పాడుతూ యాచిస్తున్నది. ఆమె కట్టిన బట్టలు మాసి, చిరిగివున్నాయి. గుండీలు ఊడిన జాకెట్టులోనుంచి ఆమె రొమ్ములు వ్రేలాడుతున్నాయి. కుడిచేతిలో ఒక పసికందును గుండెలకు అదిమి పట్టుకుని. ఎడమ చేతితో ప్రయాణీకులు యిచ్చే డబ్బులు తీసికొంటున్నది.



మ్యాజిక్ బుక్ : అను మహా గారడీల రహస్యం. ఇంద్ర విద్యలు ఆశ్చర్యపడగల ఎన్నో ట్రిక్కులు వివరించబడినది. నేర్చుకొనవచ్చును? పోస్టు ఖర్చుతో రూ. 5-00. కుట్టుపని స్వబోధిని : రకరకాల దుస్తులు స్వయంగా కత్తిరించి కుట్టు నేర్చుకొనవచ్చును చిత్రపటములతో పోస్టు ఖర్చుతో రూ. 7-00. వర్తక రహస్యములు ! స్నో. సిరా దినుసులు. అగరవత్తులు. పళ్ళపొడి. హేరాయిలు. అత్తరు చేయు రహస్యాలు వున్నాయి పోస్టు ఖర్చుతో రూ. 8-00. కొక్కోకము : (బొమ్మలతో) రూ. 5-00.

SRI DEVI BOOK DEPOT
No. 5, Ratna Mudali Street.
Madras-1.

ఈ దృశ్యం చూసి సలీం, మిశ్రాలు ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు.

"రైళ్ళలో ఈ అడుక్కు-తినే విధానాన్ని రద్దు చేయాలి" అన్నాడు సలీం.

"ప్రభుత్వం ఏనాడో చేసింది. వీళ్ళు వింటేగా" అంటూ ముక్కు-లెగరేశాడు మిశ్రా.

"వీళ్ళననేదేముందిలెండి! ఇచ్చేవాళ్ళను అనాలి" అన్నాడు సుబ్బరామయ్యా.

ఆ యువతి పాడుకుంటూవీళ్ళను సమీపించింది.

మిశ్రా టక్కు-న లేచి ఓ పదిపైసల బిళ్ళ చేతిలోపెట్టి "వెళ్ళు" అని గసిరాడు.

ఆమె ఈ కసుర్లు ఏమీ పట్టించుకోకుండా,అంతా అలవాటే అయినట్టు తన పని చేసికొని పోతున్నది.

మిస్టర్ అండ్ మిసెస్ ఆల్ఫ్రెడ్‌ల దృష్టి ఆమెపై పడింది.

ఇది గమనించిన మిశ్రా మనస్సు చివుక్కు-మంది.

వెంటనే లేచి ఆమె చేతిలోని పిల్లవాడిని లాక్కొ-ని. తెల్ల దంపతులకు కనుమరుగయ్యే దూరంలో పెట్టి-వెళ్ళు అని మరోసారి కసిరాడు.

వెంటనే ఆ యువతి "అమ్మో" అని అరచింది.

"నోర్మూసుకొని వెళ్ళు" గర్జించాడు మిశ్రా.

"వెళ్ళకపోతేయేం? నీదేం పట్టుకుపోయాను?" సమాధానం యిచ్చింది. ఆ యువతి ఎంతో ధైర్యంగా.

"వెళ్ళమంటే" కళ్ళెర్రజేశాడు మిశ్రా.

"చూశారా బాబు, ఎంత దారుణమో.. నా పసికందును అంత దూరంలో పడవేసింది కాకుండా, ఎలా కొట్టేస్తున్నాడో?" అంటూ ప్రయాణీకులతో ఏడుస్తూ మొరపెట్టుకుంది.

ప్రయాణికులు ప్రేక్షకుల్లా చూస్తున్నారు.

"వీడికి! నా పసికందు ఉసురు తగలకపోతదా" అంటూ మరింత రెచ్చిపోయి గోలచేసింది.

"నోర్మూయ్" అన్నాడు మిశ్రా కోపంతో ఊగిపోతూ.

"నువ్వే! నోర్మూసుకో.... చచ్చినోడా...." నోరు జారవిడచింది ఆమె.

వెంటనే ఆమె చెంప ఛెళ్ళుమంది.

ఎర్రబడిన చెంపను తడుముకుంటూ వెక్కి-వెక్కి- ఏడుస్తూ మరింత శాపనార్థాలు పెట్టసాగింది. మిశ్రా తన్నబోయాడు. ప్రయాణీకులు అతనిని పట్టుకుని ఆపుజేశారు. మరికొందరు పిల్లవాడిని ఆమెకిచ్చి పంపివేశారు.

"ఆ పిల్ల అడుక్కుం-టుంటే ఈయనకెందుకో" గొణుక్కు-న్నాడు సుబ్బరామయ్యా.

"చదువుకున్నవారిలా కనబడుతున్నారు మీరూ అలా అంటారేం? మొన్న పేపరులో చదవలేదు. బి. బి. సి. వాళ్ళు ఇండియావారి గురించి అసభ్యంగా బ్రాడ్‌కాస్ట్ చేసినట్టు? ఈ విదేశస్తులు జన్మకో శివరాత్రి అన్నట్టు జీవితంలో ఒకసారి ఇండియా వస్తారు. ఎక్కు-డో చిన్నమూల యిటువంటి దృశ్యం చూస్తారు. ఇండియన్లు అంతా యిలాగే అనుకుని వాళ్ళదేశం వెళ్ళి టముకు వేస్తారు" అన్నాడు చాలా ఆవేశంగా మిశ్రా.

తెల్ల దంపతులు మాత్రం తమకేం పట్టనట్లు కూర్చున్నారు.

రైలు ఆగింది.

"స్టేషన్ యేదీ కనబడదు యిక్కు-డ ఆగిందేం చెప్మా" అంటూ కిటికీలో తలపెట్టి బయటకు చూశాడు సుబ్బరామయ్యా యింజను డ్రైవరు, యింజను స్టోరేజి నుంచి బొగ్గుతీసి బయటకు వేస్తున్నాడు. ఇద్దరు మనుషులు బొగ్గును సంచులలోనికి నింపుకుంటున్నారు.

"ఛీ! ఎవడికి ఎలా వీలు చిక్కి-తే అలా!" అనుకుని సుబ్బరామయ్యా మరోవైపు దృష్టి మరల్చాడు.

క్రింద యిద్దరు యువతులు, యువకుడు నిలబడి వున్నారు.

"అయ్యో! రాత్రి తాగాడు, పాలు. ఇంతవరకూ యేమీలేదు బుడ్డోడికి." అంటూ మొదటి యువతి చేతుల్లోనుంచి పిల్లాణ్ని లాక్కు-ని, జాకెట్టు తొలగించి రెండోయువతి ఆ పిల్లాడికి ఆత్రంగా పాలివ్వసాగింది.

"అంత ఆత్రమైన దానివి పిల్లాణ్ని అద్దెకెందుకిచ్చావమ్మా" అంటూ రెండు రూపాయల చిల్లర రెండో యువతి చేతిలో పోసింది మొదటి యువతి.

ఆమె ఆ డబ్బు తీసుకొని మొలన పెట్టుకుంది.

రైలు కూత కూసింది.

గబుక్కు-న పాలు తాగుతున్న పసికందును లాక్కొ-ని మరొక కంపార్టుమెంటు ఎక్కిం-ది మొదటి యువతి.

రైలు కదిలింది.

"పెందరాళే వచ్చేయ్" అంటూ పిల్లవాడ్ని తట్టి చేతులూపింది క్రింద నిలబడ్డ యువతి.

ఆ మొదటి యువతి ఎవరో కాదు! అరగంట క్రితం చెంపదెబ్బ తిన్న యువతేనని గ్రహించడానికి సుబ్బరామయ్యాకు ఎంతోసేపు పట్టలేదు.

"ఛీ! వెధవ ముండ...." అని గొణుక్కుం-టూ తలను కిటికీలోనుంచి లోపలకు లాక్కొ-న్నాడు సుబ్బరామయ్యా.

* * *

రైలు న్యూఢిల్లీ స్టేషనులో ఆగింది.

ప్రయాణీకులు తమ తమ సామాన్లు పట్టుకుని దిగుతున్నారు. ఆల్ఫ్రెడ్. మిసెస్ ఆల్ఫ్రెడ్‌కూడా దిగడానికి సిద్ధమయ్యారు.

సామాన్లు రెండు చేతులలో అమర్చుకొని మెల్లగా గేటువైపు నడవ సాగాడు ఆల్ఫ్రెడ్.

"డియర్! ఈ దేశంలో చంటిపిల్లల తల్లులు అడుక్కు- తినడమే అనుకొన్నా. చంటిపిల్లల తల్లులను కూడా క్రూరంగా హింసిస్తారన్నమాట యిక్కు-డి మగాళ్లు" అంది ఆల్ఫ్రెడ్ భుజంమీద చెయ్యివేసి ఒయ్యారంగా వెనక నడుస్తూ మిసెస్ ఆల్ఫ్రెడ్.

పరీక్షకు పోతుంటే ఇదేం అపశకునంరా?!

